# APS RTC




## APSRTC కానిస్టేబుల్స్ ఉద్యోగానికి రిక్రూట్‌మెంట్ కోసం ప్రకటన

1. APSRTC లో రెగ్యులర్ పద్ధతిన APSRTC కానిస్టేబుల్స్‌కు సంబంధించిన **488** ఖాళీలు భర్తీ చేసేందుకు అర్హతగల అభ్యర్థుల నుండి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కోసం APSRTC వెబ్‌సైట్ http://apsrtc.ogg.gద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు కోరబడుచున్నవి.
ఖాళీల బ్రేకప్, జీతం స్కేలు, వయస్సు, కమ్యూనిటీ, విద్యార్హతలతో ప్రకటన ఉంది. ఆన్‌లైన్ దరఖాస్తు చేయు విధానం మరియు ఇతర సూచనలను **05-01-2012** నుండి వెబ్‌సైట్ http://apsrtc.ogg.gలోని ఇన్‌స్ట్రక్షన్స్ బుక్‌లెట్‌లో చూడవచ్చును.

**2.** ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు ఈ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించిన అర్హత మరియు నియమ నిబంధనలకు గాను తమంతతాము సంతృప్తిచెందిన తరువాత మాత్రమే ఆన్‌లైన్ దరఖాస్తు చేయవలెను. డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులు కూడా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తుచేయాలి. ఆన్‌లైన్‌లో కాకుండా ఇతరత్రా దాఖలు చేసిన దరఖాస్తులు పరిశీలించబడవు.

**3. విద్యార్హతలు & వయస్సు:**

APSRTC కానిస్టేబుల్స్: I మాజీ సైనిక సిబ్బంది నుండి: అభ్యర్థి ఎ) IIఫామ్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. బి) డిఫెన్స్ సర్టిఫికెట్‌లో ప్రవర్తన ఎగ్జంప్లరీ అని సూచించబడి ఉండాలి. సి) ST అభ్యర్థులకు ఎత్తు 160 సెం.మీ. కంటే తక్కువ ఉండరాదు మరియు ఇతర కులాల వారికి ఎత్తు 168 సెం.మీ. కంటే తక్కువ ఉండరాదు. డి) ST అభ్యర్థులకు సంబంధించి 5 సెం.మీ. కనీస విస్తరణతో పూర్తిగా గాలి పీల్చినప్పుడు ఛాతి 78.8 సెం.మీ.కంటే తక్కువ ఉండరాదు మరియు ఇతర కులాలకు సంబంధించి కనీసం 5 సెం.మీ. విస్తరణతో పూర్తిగా గాలి పీల్చినప్పుడు 87 సెం.మీ. కంటే తక్కువ ఉండరాదు. ఇ) 1-7-2011 నాటికి వయస్సు 45 సంవత్సరాలకు మించి ఉండరాదు.

(II)పౌరుల విషయంలో:

పురుష అభ్యర్థుల కోసం: ఎ) మెట్రిక్ లేదా తత్సమాన పరీక్ష (10వ తరగతి) తప్పక ఉత్తీర్ణులై ఉండాలి. బి) ST అభ్యర్థులకు ఎత్తు 160 సెం.మీ. కంటే తక్కువ ఉండరాదు మరియు ఇతర కులాలవారికి ఎత్తు168 సెం.మీ. కంటే తక్కువ ఉండరాదు. సి) ST అభ్యర్థుల విషయంలో కనీసం 5 సెం.మీ. విస్తరణతో పూర్తిగా గాలి పీల్చినప్పుడు ఛాతి 78.8 సెం.మీ. కంటే తక్కువ ఉండరాదు మరియు ఇతర కులాలవారికి సంబంధించి కనీసం 5 సెం.మీ. విస్తరణతో పూర్తిగా గాలి పీల్చినప్పుడు ఛాతి 87 సెం.మీ. కంటే తక్కువ ఉండరాదు. డి)1-7-2011 నాటికి 18 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా మరియు 27 సంవత్సరాల కంటే మించకుండా వయసు ఉండాలి. SC/ST/BCఅభ్యర్థుల కోసం 5 సంవత్సరాల వరకు సడలించబడును.

మహిళా అభ్యర్థుల కోసం: ఎ) SSC లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. బి) ఎత్తు 5'(అడుగులు) లేదా 152.5 సెం.మీ. తక్కువకాకుండా బరువు 45.5 Kgకు తక్కువ కాకుండా ఉండాలి. సి) వయసు 01-07-2011 నాటికి 18 సంవత్సరాల కంటే తక్కువ కాకుండా మరియు 30 సంవత్సరాలకు మించకుండా ఉండాలి. SC/ST/BCఅభ్యర్థులకు 5 సంవత్సరాల వరకు సడలించబడును.

గమనిక: (1) గౌరవనీయ న్యాయస్థానముల సమక్షంలో అపరిష్కృతంగా ఉన్న వ్యాజ్యాల తీర్పు మరియు కాలానుగతంగా ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి BC-E గ్రూప్ కోసం రిజర్వేషన్ ఉంటుంది. (2) పైన పేర్కొన్న ఉద్యోగాల సంఖ్య తాత్కాలికం. అవి పెరగవచ్చును లేదా తగ్గవచ్చును. (3) దరఖాస్తుల దాఖలుకు ఆఖరి తేది వరకు అర్హత పొందిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి. (4) PHC అభ్యర్థులు ఉద్యోగం కోసం అర్హులు కారు.

**4. దరఖాస్తు చేయు విధానం:** అభ్యర్థి రుసుము చెల్లింపు కోసం ఏ AP ఆన్‌లైన్ సెంటర్‌నైనా సంప్రదించి, అతని/ఆమె పేరు, తండ్రి పేరు, జనన తేదీ మరియు కమ్యూనిటీ వంటి ప్రాథమిక వ్యక్తిగత వివరాలను ఎంటర్ చేయాలి. చెల్లింపు జరిపి, పై వివరాలను తెలియజేసిన వెంటనే దరఖాస్తుదారు జర్నల్ నంబరు కలిగిన డౌన్‌లోడ్ చేసుకోబడే రసీదు పొందుతారు. ఆ తరువాత అభ్యర్థి వెబ్‌సైట్: http://apsrtc.ogg.gలో ఉంచిన ఆన్‌లైన్ దరఖాస్తులు తెరిచేందుకు జర్నల్ నంబరును ఎంటర్ చేయాలి. ఆన్‌లైన్ దరఖాస్తు అన్నివిధాలా పూర్తిచేసివుండాలి.

**5. రుసుం:** రుసుమును AP ఆన్‌లైన్ సెంటర్ల వద్ద చెల్లించాలి.

**కేటగిరీ:** OC దరఖాస్తు రుసుము: 200+పరీక్ష రుసుము: 200= రూ. **400.**

OC అభ్యర్థులు కానివారు (SC/ST/BC మాజీ సైనికులు & డిపార్ట్‌మెంటల్ ఉద్యోగులు)

దరఖాస్తు రుసుము: రూ. 200 + పరీక్ష రుసుము: లేదు= రూ. **200.**

గమనిక: ఆంధ్రప్రదేశ్ కాకుండా ఉన్న ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు జనరల్ కేటగిరీలో మాత్రమే పరిశీలించబడతారు మరియు OC అభ్యర్థులకు వర్తించబడే నిర్ణీత రుసుమును చెల్లించవలసి వుంటుంది.

**6. రుసుము చెల్లింపు మరియు దరఖాస్తు దాఖలుకు ముఖ్యమైన తేదీలు:**

| | |
|---|---|
| రుసుము చెల్లింపు ప్రారంభ తేది: | **05-01-2012** |
| ఆన్‌లైన్ దరఖాస్తు పూర్తిచేయుటకు మరియు అప్‌లోడ్ చేయుటకు ప్రారంభ తేది: | **06-01-2012** |
| రుసుము చెల్లింపుకు చివరి తేది: | **23-01-2012**న సా. **5.00** గం. వరకు |
| దరఖాస్తు అప్‌లోడింగ్ కోసం చివరి తేది: | **25-01-2012**న సా. **5.00** గం.వరకు |

**7.** ఎట్టి కారణాలు తెలియజేయకుండా ఏ దశలోనైనా నోటిఫికేషన్/రిక్రూట్‌మెంట్ ప్రక్రియను రద్దు చేయుటకు కార్పొరేషన్ హక్కు కలిగివున్నది.

మమ్మల్ని దర్శించండి వెబ్‌సైట్: **http://www.apsrtc.gov.in;** కార్పొరేట్ మెయిల్ **ID : info@apsrtc.gov.in**

No: R3/684(24)/2011 - HRD, తేది: 26.11.2011

సం/- వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

ఆంధ్రప్రదేశ్‌లో 96 గంటల ప్రయాణం కోసం రూ.1450/- చెల్లించి ఏ ఇద్దరు వ్యక్తుల కోసం బయటా లేదా లోపల "హ్యాపీ జర్నీ కార్డ్" ఉపయోగించుకోండి